క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక

వలిగొండ: మండలంలోని వేములకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని వల్కి మానస ఇటీవల సూర్యాపేటలో నిర్వహించిన అండర్ 17 వాలీబాల్ క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 19 నుంచి మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మానసను అభినందించారు.

గుండాల : సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా పాఠశాల స్థాయి 67వ బాలికల వాలీబాల్ పోటీల్లో సుద్దాల జెడ్పీహెచ్‌ఎస్ 9వ తరగతి విద్యార్థిని ఎర్ర జెస్సికా అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. దీంతో ఆ విద్యార్థినిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అమరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల హెచ్‌ఎం కె.శ్రవణ్‌కుమార్, సర్పంచ్ ఉపేంద్రరవీందర్, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, ఎస్‌ఎంసీ చైర్మన్ బి.శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

మూడో రోజూ కొనసాగిన క్రీడా పోటీలు

భువనగిరి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మూడో రోజు ఆదివారం కూడా కొనసాగాయి. గురుకులాల జాయింట్ సెక్రటరీ శత్రునాయక్, నోడల్ ఆఫీసర్ శశికుమార్, యాదాద్రి కోఆర్డినేటర్ రజినీ, ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్ క్రీడా పోటీలను పర్యవేక్షించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం హోమం, ధాన్యవాది వాసము, పుష్పాధి వాసము, ఫలాది వాసము శయ్యదివాసు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఎర్రగోని నర్సింహ్మ, డీవీస్ జీఎం సుధాకర్, సీనియర్ అధికారి శివప్రసాద్, అంకిరెడ్డిగూడెం సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య, సాయిరాం, నర్సింహ్మ, లింగస్వామి, సత్తయ్య, మల్లేశం, శ్రీను, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

భూదాన్‌పోచంపల్లి : క్రీడలు స్నేహభావంతో పాటు మానసిక వికాసానికి దోహదపడుతాయని వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని జలాల్‌పురంలోని గజేంద్రనగర్ ప్రీమియర్ క్రికెట్‌లీగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్నె రజిత మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, మాజీ సర్పంచ్ శాపాక భిక్షపతి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్కపల్లి సుదర్శన్‌రెడ్డి, ఆర్గనైజర్‌లు శాపాక లింగస్వామి, గుండ్ల పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి అలంకరణకు వస్త్రాలు బహూకరణ

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కొండపైన అనుబంధ దేవాలయమైన శ్రీపర్వతవర్థిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రీదేవీశరన్నరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి అలంకరణకు వినియోగించేందుకు భక్తురాలు సాదా వసంత రెడ్డి, సుజాతలు పట్టువస్త్రాలను ఆలయ అధికారులకు ఆదివారం బహూకరించారు. 11పట్టు చీరలు, 1 దొవతిని డిప్యూటీ ఈవో భాస్కర్‌శర్మకు అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అందజేశారు. ఎలుగు సోమయ్యకు సీఎం రూ.60 వేలు, కోటేశ్‌కు రూ.44 వేలు, కంబాల చలమందకు రూ.60 వేలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలుగు శోభ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సాజిద్‌పాషా, నాయకులు బండి వెంకటేష్, ఎలుగు యాదయ్య, యాదగిరి, అయిలయ్య, రాములు, ఆంజనేయులు, రవి, పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

వలిగొండ: భువనగిరిలో సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి కోరారు. ఆదివారం వలిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డేగల పాండరి, సోలిపురం సాగర్‌రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహ, బోడపట్ల బారతమ్మ జాన్ రెడ్డి, బొడ్డుపల్లి ఉమా కృష్ణ, నర్సింహ, పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీ బాల త్రిపురసుందరి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవీ విగ్రహానికి ప్రత్యే పూజలు నిర్వహించారు.పలు చోట్ల యువత భవానీ మాలధారణ చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



చౌటుప్పల్ : దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న స్థానికులు



భువనగిరి : వీరా శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత



భూదాన్‌పోచంపల్లి : దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రాజాపేటలో..



యాదగిరిగుట్ట రూరల్ : వీర తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న యూత్ సభ్యులు



భువనగిరిరూరల్ : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహర్షి



బొమ్మలరామారంలో..

బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రకటనపై సంబరాలు

యాదగిరిగుట్ట : సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు హేమేందర్, సయ్యద్‌బాబా, చంద్రం, లకాన్, బాలరాజు, మనోజ్, స్వామి పాల్గొన్నారు.

మోటకొండూర్ : కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, ఎగ్గిడి బాలయ్య, ఎగ్గిడి కృష్ణ, కొల్లూరి మల్లేష్, నర్సింహ్మ, మధు, జివిలికపల్లి వెంకటేష్, నవీన్, వీరస్వామి ఉన్నారు.

అడ్డగూడూరు : సీఎం కేసీఆర్ పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడంపై ఆదివారం మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ చిప్పలిపల్లి మహేంద్రనాథ్ హర్షం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రం నుంచి సర్దుకోని పోవాలన్నారు.

ఆలేరురూరల్ : బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో తొమ్మిది పథకాలను ప్రవేశ పెట్టినందుకు గాను ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కౌన్సిలర్లు శ్రీకాంత్, నర్సింహులు, మాజీ సర్పంచ్ సంతోష్, రమణారెడ్డి, సంపత్, వెంకటేష్, శ్రీకాంత్, నాగరాజు, ఎల్లేష్, పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకుంటున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అంశాలపై సంతోషం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షం, యాదిరెడ్డి, సత్తయ్య, పాండు, శంకర్, ఉషా, భాస్కర్, యాదగిరి ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని రూ. 10వేల నుంచి రూ.16వేలకు పెంచడంకపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం బీఆర్‌ఎస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తంగెళ్ల దశరథ ఆధ్వర్యంలో రైతులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గొరిగె నర్సింహ, కృష్ణ ఉన్నారు.

రామన్నపేట : సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ మెనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు చిరుమర్తి మనోజ్, మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతి, మల్లేశం, రాములు, రమేష్, సాయి, యాదయ్య, సుధీర్‌బాబు, ఎండీ ఆమేర్, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బొమ్మలరామారం : మండలంలోని మునీరాబాద్ గ్రామానికి చెందిన సుమారు 100మంది నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి చిరునామాగా మారిందన్నారు. అనంతరం మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాసుల బాబు గౌడ్, మునీరాబాద్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా మాదిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మండల విద్యార్థి కమిటీ కార్యదర్శిగా మలిగే చందులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదిరెడ్డి హరికా లక్ష్మారెడ్డి, శ్రీపతి బాలయ్య, సత్యనారయణ, నాయకులు అరిగే మహేష్,చందర్ నాయక్, శేఖర్ గౌడ్, నర్సింహ్మ, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలపై దాడులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. గ్రామంలోని ఓ ఇంట్లో లాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉన్న రూ. 18,286ల విలువ గల మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బెల్టు దుకాణదారుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు విలేకరులకు తెలిపారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

గుండాల : నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని బహుజన సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గడ్డం వీరస్వామి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రవళిక కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నార.

జాగృతి యూత్ విభాగం జిల్లా కోకన్వీనర్‌గా వివేక్

మోత్కూరు : భారత జాగృతి యూత్ విభాగం జిల్లా కోకన్వీనర్‌గా స్థానిక మున్సిపాలిటీకి చెందిన సకినాల వివేక్ పటేల్‌ను నియమించారు. ఈ మేరకు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ రావు ఆదివారం తనకు నియామక పత్రం అందజేసినట్లు వివేక్ పటేల్ విలేకరులకు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలకు పూర్వ వైభవం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్ సాగర్, జిల్లా అధ్యక్షులు సుజిత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి



బహుమతులు అందుకుంటున్న మహిళలు

మోత్కూరు : తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలు భవిష్యత్ తరాల వారు అనుసరించేందుకు వాటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోత్కూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. మోత్కూరు ప్రజా భారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలి పువ్వు బతుకమ్మ అలంకరణ పోటీల్లో విజేతలైన వారికి ఆదివారం స్థానిక గ్రంథాలయంలో బహుమతులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.లక్ష్మినర్సింహ్మారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కౌన్సిలర్ భర్త మృతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ రెండో వార్డు బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీ(తాళ్లసింగారం) భర్త స్వామిగౌడ్(47) గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. ఉదయం చాతిలో నొప్పి రావడంతో తన సోదరుడితో కలిసి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి వెళ్లాడు. అక్కడి పరీక్షలు చేయించుకొని ఇంటికి వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత మరోసారి నొప్పి రావడంతో వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స నిర్వహించే క్రమంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారైలు ఉన్నారు. స్వామి మృతిపై పలువురు సంతాపం తెలిపారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా భువనగిరి చెందిన వల్లందాసు ఆదినారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయనకు డీసీసీ అధ్యక్షుడు నియామక పత్రం అందజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్

వలిగొండ: మండలంలోని గొల్లపెల్లిలో ఆదివారం యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంగాపురం వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి, కోశాధికారిగా సంజీవ, కార్యదర్శులుగా వెంకటేష్, రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాంబాబు, అంజయ్య, పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

భువనగిరిరూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామములో వివదపార్టిలకు చెందిన యువకులు ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ అధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు సర్దార్ శ్రీకాంత్, నగేష్, శ్రీరాం సందీప్, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

భారత జాగృతి జిల్లా అధికార ప్రతినిధిగా సంతోష్

భువనగిరి: భారత జాగృతి జిల్లా అధికార ప్రతినిధిగా తుంగతుర్తి సంతోష్‌ను నియమిస్తూ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను ఆదివారం సంస్థ జిల్లా అధ్యక్షుడు సుజీత్‌రావు అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాగృతి అధ్యక్షురాలు కవిత, కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుల నియామకం

మోత్కూరు : మున్సిపల్ శాఖ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పోచం సోమయ్య, మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన ధీటి సందీప్‌ను మండల శాఖ అధ్యక్షుడిగా, జిల్లా అధికార ప్రతినిధిగా మోత్కూరుకు చెందిన గౌరు శ్రీనివాస్‌ను నియామకాలు చేస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం వారికి పత్రాలను బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామచంద్రయ్య అందజేశారు.

గొర్రెలకాపర్ల సమస్యలు మేనిఫెస్టోలో చేర్చాలి

తుర్కపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెకాపర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మేనిఫెస్టోలో చేర్చాలని గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురరం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకం దారులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిలా ఉపాధ్యక్షుడు శ్రీశైలం, సత్యనారాయణ, చందరయ్య, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ : మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన సీస రాజాలు ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం గ్రామానికి చెందిన పలువురు రూ.20,500లను ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అందించిన వారిలో ఆంజనేయులు, మారయ్య, రఘుపతిరెడ్డి, మల్లేష్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామన్నపేట : బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని నకిరేకల్‌ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. ఆదివారం జనంపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీకోసం కష్టపడిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ గడపకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు మధుబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు బందా దామోదర్ రెడ్డి, డైరెక్టర్లు బండ ఉపేందర్‌రెడ్డి, నక్క యాదయ్య, సంగిశెట్టి నారాయణ, నడిగోటి క్రిష్ణ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మునుగోడులో పోటీ చేసేది కాంగ్రెస్సే



పాదయాత్ర చేస్తున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేసేది కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. మీడియా, సోషల్ మీడియా కథనాలు అవాస్తవాలన్నారు. వామపక్షాల మద్దతుతో పోటీ చేసి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ఆగిన ప్రజా చైతన్య యాత్ర ఆదివారం తిరిగి ప్రారంభమైంది. చిన్నకొండూర్, పెద్దకొండూర్, శేరిలా, మసీదుగూడెం, మందోళ్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయచెర్వు, ఎస్.లింగోటం, జైకేసారం గ్రామాల్లో కొనసాగింది. ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి గ్రామ వీధుల మీదుగా యాత్ర చేశారు. సమస్యలను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను వివరించారు. గతంలో ఎన్నో హామీలను ఇచ్చి విస్మరించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఓట్ల కోసం దొంగ హామీలతో వచ్చే బీఆర్‌ఎస్ నాయకులను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, నర్సింహ్మాగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, శ్రీహరి, అచ్చయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, నర్సిరెడ్డి, రఘుమారెడ్డి, వెంకటేశం, ప్రదీప్‌జి, శేఖర్, వెంకట్‌రెడ్డి, శివ, విక్రమ్, శంకర్‌రెడ్డి, యమునయాదగిరి, అబ్బాస్‌బేగం, అండాలు, చంద్రకళ, సుధ పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలు గడప గడపకూ తీసుకెళ్లాలి

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బిడ్డగా నన్ను గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ అదిష్ఠానం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను గడపగడపకు తెసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ స్కీంలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, పట్టణ, మండల అధ్యక్షులు ఎంఎ.ఎజాజ్, వెంకటేశ్వర్లు, పద్మ, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బొమ్మలరామారం : మర్యాల గ్రామానికి చెందిన 50మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి అయిలయ్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర సత్యనారయణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ముద్దం శ్రీకాంత్ రెడ్డి, ఈదుల కంటి జంగారెడ్డి, ధర్మారెడ్డి,తోట్ల వెంకటేష్, నాగిరెడ్డి బాల్ రెడ్డి, ముద్దం రాంరెడ్డి,నర్రా కృష్ణారెడ్డి,మాచనగారి చంద్రారెడ్డి,మోకు నారయణ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

బీర్లకు టిక్కెట్ కేటాయింపుపై హర్షం

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పేరును ప్రకటించడంతో ఆదివారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండలంలోని వంగపల్లి గ్రామంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బీర్ల అయిలయ్యకు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచాలను కాల్చారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం బాలస్వామి, సత్తిరెడ్డి, కుండె సిద్దులు, గాజుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య

మోటకొండూర్ : ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీర్ల అయిలయ్యను ప్రకటించడంతో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరబోయిన మల్లేష్‌యాదవ్, నవీన్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, వెంకటయ్య, నాగచందర్ పాల్గొన్నారు.

గుండాల : కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై గుండాలలో ఆదివారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ షర్ఫోద్దీన్, యాదగిరి, రామచంద్రయ్య, నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యలు విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హెచ్చరించారు. ఆదివారం భువనగిరిలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు భూ దందాలు చేసి అంతులేని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌తో కలిసి రాజకీయ అవగాహనతో ముందుకెళ్లనున్నట్లు వెల్లడించారు. త్వరలో వలిగొండలో భువనగిరి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం వెయ్యి మందితో నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఎండీ ఇమ్రాన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోమన సబిత, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంజి వీరస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శులు ముదిగొండ రాములు, పోలేపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

భువనగిరి బంద్‌ను విజయవంతం చేయాలి

భువనగిరి టౌన్ : ఈనెల 16న తలపెట్టిన భువనగిరి పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మెడికల్ కళాశాలను భువనగిరిలోనే ఏర్పాటు చేయాలని, 4,600 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత్ బయోటెక్ లిమిటెడ్ కంపెనీలో జిల్లా వాసులకు 5 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించాలని, సీఎం కేసీఆర్ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభకు ఎవ్వరూ వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊదరి బాల మల్లేష్ యాదవ్, బండారి సుమన్, బోయిన శివ, స్వామి, మల్లేశ్వరి, రాజమాత, భవాని పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



గుండాల : ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

రాజాపేట : మండలంలోని పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన 2003–2004 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వమించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్దులు చెప్పిన గురువులను పూలమాల , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు బుగ్గారెడ్డి, ఉపాధ్యాయులు, పూర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 1995–2002 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, లక్ష్మణ్, కమృద్దిన్, రవీందర్, వెంకన్న, సావిత్రి, శ్రీనివాస్, రాఘవులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్ : సీఎం కేసీఆర్ సభ ప్రాంగణంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులతో పనిచేయించి, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ కోరారు. ఆదివారం పారిశుద్ధ్య పనులు చేస్తున్న ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, గిరిష్, రాజు, రఫియోద్దీన్ ఉన్నారు.

రిటర్నింగ్ అధికారికి వినతి

భువనగిరి : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం బీజేపీ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. వినతి అందజేసిన వారిలో చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, రత్నపురం బలరాం, నాయకులు ఉన్నారు.